# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 29.07.2018.**

## తలుపులు తెరచి ఉంచిన ఇళ్ళల్లో సెల్‌ఫోన్‌లను దొంగిలించిన పాత నేరస్థుడు అరెస్ట్

*అతని వద్దనుండి రెండు కేసులలో సుమారు రూ.23 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం*

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.29.07.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, సత్యన్నారాయణపురం, రామకోటి మైదానం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి భావాజీపేట 1వ లైను, 3వ లైనులోని తలుపులు దగ్గరకు వేసిన ఇళ్ళను నిసితంగా పరిశీలించి ఎవరికీ అనుమానం సెల్‌ఫోన్‌లను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.23 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో..విజయవాడ, సత్యన్నారాయణపురం, పుల్లారావు వీధికి చెందిన పాత నేరస్థుడు చిన్న తనం నుండి చెడు వ్యసనాలకు అలవాటు పడి చిన్న చిన్న దొంగతనాలు చేయగా సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అరెస్టుచేసి జైలుకు పంపగా జైలు నుండి బయటకు వచ్చి తన వ్యసనాలు తీర్చుకొనుటకు ఏదైనా నేరం చేయాలని ఈ క్రమంలో తన పాత నేర ప్రవృత్తిని మానక, రాత్రి సమయంలో తిరుగుతూ తలుపులు దగ్గరకు వేసిన ఇళ్ళను తన నేరానికి అనువుగా ఎంచుకుని ఈ క్రమంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని భావాజీపేట 1వ లైను, 3వ లైనులోని తలుపులు దగ్గరకు వేసిన ఇళ్ళను నిసితంగా పరిశీలించి ఎవరికీ అనుమానం రాకుండ ఇళ్ళలోకి ప్రవేసించి ఇళ్ళలో పెట్టి నటువంటి విలువైన సెల్‌ఫోన్‌లను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్థుల కదలికలపై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.29.07.18న విజయవాడ, సత్యన్నారాయణపురం, రామకోటి మైదానం సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.23 వేలు విలువ చేసే 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ క్రైం డిసిపి శ్రీమతి షిరీన్ బేగం, ఏ.సి.పి శ్రీ సుందర రాజు, ఇన్‌స్పెక్టర్స్ శ్రీ రామచంద్ర రావు, శ్రీ బాలమురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

--xx--